# ప్రేజగదిలో ప్రత్తిడింబొమ్మ

కె. జనార్దన శర్మ




సన్నగా జల్లు పడుతోంది.

మనసులో వాతావరణం బావున్నప్పుడు వాన వినుగవిపించదు. లోపల ఏదో తెలియని తియ్యని దిగులు ముసురుకున్నప్పుడు కూడా వాన ముసురు వినుగవిపించదు. సన్నని వీణావాదనం మనసులోని ఆలోచనలకు శ్రుతి పలుకుతున్నట్టుగా, సన్నని చిన్న వాన తుంపరలు గుండెలోని గుబులుకి మృదువుగా దోహదపడుతుంటాయి—తియ్యటి దిగులుని తేనెలో రంగరిస్తున్నట్టు.

కిటికీలోంచి బయటికి చూస్తూ గంటక్రితం నుంచీ కుర్చీలో శిలావిగ్రహం లాగా కూర్చుని ఉన్నాడు బుచ్చిబాబు, ఏదో పుస్తకం చదువుతూ ఉన్నట్టు నటిస్తూ.

ఒంటిగంట అయింది.

వేడి వేడిగా పొగలు సెగలు కక్కుతున్న టీకప్పునీ, ఆ పక్కనే అప్పుడే కాల్చిన వేడి వేడి మొక్కజొన్న పొత్తునీ అతని పక్కన స్టూలుమీద పెట్టి ముసి ముసిగా నవ్వింది శారద, ఎందుకో.

పాట కచ్చేరికి పక్క వాద్యాల్లాగా, ఈ కమ్మని వాతావరణానికి ఎంత చక్కని జోడీలు వేడి వేడి టీ కప్పూ, పక్కన వెచ్చని మొక్క జొన్న పొత్తూ...

"థాంక్స్, చెల్లాయ్...నిన్ను కట్టుకునే వాడెవడో కానీ పరమ అదృష్టవంతుడే" అంటూ వేడి వేడి టీకప్పు అందుకుని ఒక గుటక వేసి, "నీ పెళ్ళిలో వెయ్యినూటపదహార్లు కట్నం చదివిస్తానే...నాకు ఉద్యోగమే రావాలి కానీ" అన్నాడు మరో గుటక వెయ్యబోతూ.

"ఆహాహా...ఏమి త్యాగం...నిజంగా క్రియ వరకూ వచ్చేసరికి జేబులోకి చేతులు వెడతాయా, బాబూ, తమకి! అది సరేకానీ, పాపం, గంటనుంచీ తపస్సు చేస్తున్నట్టున్నావ్—ఇవాళ రాధ రాదు."

'ఎందుకు రాదూ...' అనబోయి చప్పున నోరు నొక్కేసుకుని 'ఏ రాధ' అని బుకాయించబోయి, అది మరీ తెలివి తక్కువగా తోచి నోరు కట్టేసుకుని చూపులు తిప్పేసుకున్నాడు బుచ్చిబాబు.

కిలకిలా నవ్వింది శారద.

కుత కుతా ఉడుక్కున్నాడు బుచ్చిబాబు.

'అవును, ఇలా వాన కురుస్తుంటే రాధ ఎలా వస్తుంది? ఛీ పాడు వాన!' అనుకున్నాడు విసుగ్గా, విసుగ్గా, విసుగ్గా.

● ● ● ●

దేవులపల్లి కవిత రాశాట్ట. బాపు బొమ్మ గీశాట్ట. ఆ పూసలూ ఉదాహరణలూ చెబుతూ గోపీ పాట రాశాట్ట. అవన్నీ తీసుకుని వాసూ బొమ్మ తీశాట్ట.

చెల్లెలి పక్కన రాధని తొలిసారిగా చూసి నప్పుడు, "వాళ్ళ నాన్నగారి పేరు గోపాలరావుగారేనా, చెల్లాయ్" అని అడగబోయి తమాయించుకున్నాడు బుచ్చిబాబు, 'చాల్లే చచ్చు జోకు' అని చెంపలు వాయిస్తుందని భయమేసి.

ఆ తర్వాతెప్పుడూ అటువంటి జోకులు వేసే ప్రయత్నమూ చెయ్యలేదతను. ఎందుకంటే, ఆ అమ్మాయి ఎదురు పడినప్పుడు మూగవాడయి పోయేవాడు.

మెదడు మరణించేది. గుండె గునిసేది. మనసు

మొరాయించేది. చూపులు స్తంభించేవి. చేతులు చేత లుడిగేవి. కాళ్ళు కదలికలు మరిచేవి. నోటి మాట...వూహూఁ...వూడిపడేది కాదు.

నిశ్శబ్దంగా తొలిగి తొలిగి ... మలిగిపోయే వాడు.

ఏడు మల్లె పూవుల ఎత్తు రాకుమారి ఎదుట అసభ్యంగా, అనుచితంగా ప్రవర్తిస్తారా ఎవరైనా?

పాలరాతి బొమ్మని—కుం (చం) దన బొమ్మని మురికి చేతుల్తో ముట్టుకుంటారా ఎవరైనా?

మీగడ తరకని మట్టి చేతుల్తో మలిన పరుస్తారా ఎవరైనా?

గులాబి పూవుని గుండుసూదులతో గుచ్చి గాయపరుస్తారా ఎవరైనా?

ఊహూఁ...

గులాబి పూవుని మృదువుగా చేతిలోకి తీసుకుని మురిపెంగా ఆఘ్రాణిస్తారు. మీగడ తరకని ఇంచక్కా పలుకు పంచదారలతో రంగరించి జుర్రుకుంటారు. కుందనబొమ్మని గుండెలో గుడి కట్టుకుని భద్రపరుచుకుంటారు.

ఏడు మల్లె పూవుల ఎత్తు రాకుమారిని పదిలంగా దోసిట్లోకి తీసుకుని, ప్రేమగా, భక్తిగా కళ్ళ కద్దుకుంటారు.

మృదువైన ఆలోచనలతో...తెలియని దిగులుతో ఆమెకేసి సూటిగా చూడటానికి కూడా సాహసించే వాడు కాదు బుచ్చిబాబు.

ఒకసారి ఆమె సన్నని కంఠంకేసీ, ఒకసారి నున్నని 'నూగారు చెక్కిలి'కేసీ, మరోసారి ఆ బుల్లి చుబుకంకేసీ, ఒకసారి శ్రీకారంలాంటి ఆ చిన్ని నోరుకేసీ, మరోసారి ముద్దొచ్చే ముక్కుకేసీ చూసి, ఆ ముక్కుమీద ముఖానికి అతికినట్లు అమరి ఉన్న కళ్ళ జోడునీ, ఆ జోడులోంచి అది లేనే లేనట్లు కనిపిస్తున్న 'విప్పార్చిన' కళ్ళకేసీ చూసి, చెప్పలేనంత ఆశ్చర్యపడి పోయేవాడు 'హోర్నీ! ఈ అమ్మాయికి కళ్ళజోడు ఉందా' అని.

అందమైన ఆ ముఖంలో అదీ ఒక భాగమే అన్నట్లుగా అమరిపోయింది రాధకి ఆ కళ్ళజోడు—అది ఉన్నదన్న సంగతి చూడగానే తెలియనట్లు.

"చక్కనమ్మ మోముకి 'స్పెక్ట్స్' కూడా అందమే" అని సామెత మార్చుకోవాలి కాబోలు.

● ● ● ●

దిగులునే భోంచేస్తూ, కుర్చీలోనే కూర్చుని, సన్నగా నిద్రలోకి జారుకుంటున్న బుచ్చిబాబు వాన రాకనీ, రాధా రాకనీ గమనించలేదు. గదిలోకి అడుగు పెడుతున్న ఆమె మెత్తని పాదాల సుతి మెత్తని సవ్వడికి చట్టున మెలకువ వచ్చిం దతనికి.

అతను నిద్రపోతున్నాడనుకుని చూసీ చూడ నట్లు అతనికేసి చూస్తున్న రాధ తడబడింది. అతను కళ్ళు విప్పి తనకేసి చూడబోతుండగానే తడబాటుని సర్దుకుంటానికి అడిగింది అప్రయత్నంగా, "శారద ఇంట్లో ఉందాండీ" అని. అది కేవలం అసంకల్పితంగా అడిగిన ప్రశ్న.

చట్టున కుర్చీలోంచి లేచిపోయాడు బుచ్చిబాబు.

ఆమె ప్రశ్న అతని బుర్రలో జొరబడిందో, లేదో తెలియదు.

అతని కళ్ళు కాంతిపుంజాల్లా వెలుగుతున్నాయి. ముఖం చింపిచేటంత అయింది. రాదనుకున్న రాధ వచ్చింది. అదీ అతని సంభ్రమానికి కారణం.

వెయ్యేళ్ళ తపస్సు ఫలించి ప్రత్యక్షమయిన దేవుళ్ళని చూస్తున్న భక్తుడి ముఖంలా ఉంది అతని ముఖం—ప్రతి శరవై నాలుగ్గంటల కాలం అతనికి వెయ్యేళ్ళ తపోదీక్ష.

ఆ వెయ్యేళ్ళ తపోదీక్షకి ఫలం ఒక్క క్షణకాలం ఆమె నలా కంటితో చూడటం—చూసిన ఆ బొమ్మని—ఆ ముగ్ధమనోహర రూపాన్ని — మరో వెయ్యేళ్ళ కాలం పాటు గుండెలో నిలుపుకుని 'జాలిగా' ఆరాధించటం.

రాధ గొంతు విని ముందు గదిలోకి వచ్చిన శారద ఇద్దరినీ రక్షించింది.

సిగ్గుపడ్డాడు బుచ్చిబాబు.

'సారీ, చెల్లాయ్! ఒళ్ళు మరిచిపోయాను' అనుకున్నాడు సిగ్గుగా. చెల్లెలి ముఖంలోకి చూడ లేక అవస్థపడ్డాడు. తల తిప్పుకున్నాడు.

బయట వానజల్లు తగ్గినా సన్నని తుంపర పడుతూనే ఉంది— పూలవానలా. అంత సన్న తుంపర పడుతున్నప్పుడు 'పూలవాన, పూలవాన' అంటూ ఆ పూలవానలో గెంతేవాళ్ళు చిన్నతనంలో వాన ఒంటిమీద పడుతున్నట్లే తెలియక వింతగా ఉండేది ఆ జల్లు. ఆ స్పర్శ ఆనందంగా ఉండేది.

క్షణాంక్రితం రాధ చల్లని చూపు తన శరీరాన్నంతటినీ ఆప్యాయంగా తాకినట్లుగా ఆ చల్లని చూపుని తలుచుకుని తలుచుకుని సేద తీరుతున్నాడు బుచ్చిబాబు—నడివేసవి ఎండలో చల్లని చెరకు రసాన్ని, ఎక్కడ అయిపోతుందో అని కొసరి కొసరి తాగుతున్న వాడిలా.

ఎప్పుడో ఒక సన్నని నవ్వు, ఒక చిన్న చూపు, ఒక బుల్లి పలుకు—ఇవే అతను ఆశించినవీ, అందుకున్నవీ ఆమెనుంచి. అవే—అవే తలుచుకుంటూ మరో వెయ్యేళ్ళు, వెయ్యేళ్ళు, వెయ్యేళ్ళు తియ్యని వూహాల చిరుతిళ్ళు తింటూ కాలం గడప గలడేమో!

"అన్నయ్యా! కార్డ్స్ ఆడుకుందాం వస్తావురా?"

ఉలిక్కిపడ్డాడు బుచ్చిబాబు.

"నేనా..."

"నువ్వే... ఏం—మాతో ఆడకూడదా?"

"నేను మీతో ఆడవచ్చా" అని ఉద్దేశించిన అతని మాటని కావాలనే ఇటునుంచి అటు తిప్పి చిరుకొంటెతనాన్ని దాచుకుని చిన్నగా నవ్వింది శారద.

ఉక్కిరి బిక్కిరయాడు బుచ్చిబాబు.

దాదాపు గంటకాలం రాధ సన్నిధిలో, ఆమె సమక్షంలో ఆమె సాన్నిహిత్యాన్నీ, సామీప్యాన్నీ అనుభవిస్తూ, ముక్కలు వేస్తున్నప్పుడూ, తీస్తున్నప్పుడూ ఆమె సుందర సుకుమార హస్తాలచూస్తూ, ఆ సన్నని చేతివేళ్ళు చూస్తూ, ఎప్పుడైనా ఒకసారి ఆమె ముఖంలోకి చూస్తూ... ముళ్ళపూడి వర్ణించినట్లు ఆ కాస్త జాగాలోనే చోటుచేసుకుని అతని గుండె పిల్లి మొగ్గలు వేసింది.

ముందు గదిలోనే కిటికీకి దగ్గరగా కార్పెట్ వేసింది శారద.


మొగ్గలా ముడుచుకుని, బొమ్మలా కూర్చుంది రాధ, తామరాకుని ఆనుకున్న కలువమొగ్గలాగా, "పద్మ పీఠిక కొలువున్న పద్మ"లాగా

వేడి వేడి టీకప్పులు ముచ్చటగా మూడు ప్రత్యక్షమయాయి ట్రేలో.

టీ కప్పుని మృదువుగా ముద్దాడినట్లు ముట్టుకుని టీని సిప్ చేస్తున్న రాధ బుల్లి పెదాల కేసి ఒకసారి చూసి 'బలవంతంగా' చూపు తిప్పుకున్నాడు బుచ్చిబాబు.

ముక్కలు పంచింది శారద.

'కవి సమయాలను సృష్టించిన కవులు వెర్రి



వెధవలు కాదు' అనుకున్నాడు బుచ్చిబాబు, ముక్క అందుకుంటున్న రాధ నాజూకు చేతులకేసి చూస్తూ. ఆ సన్నని చేతులు తామర తూడుల్లానే ఉన్నాయి—ఆ అరిచేతులు పద్మాల్లానే ఉన్నాయి.

ఆ వేళ్ళు...విద్యుత్తరంగాలను సృష్టించే వీణా తంత్రులు కావు...

జరీ అంచు పట్టు పరికిణి చాటునుంచీ, మబ్బు అంచునుంచీ తొంగి చూస్తున్న చందమామలా కనిపిస్తున్నాయి ఆమె ముచ్చటైన పాదాలూ, మృదువైన అరికాళ్ళూ.

వంగి ఆ పాదాలు ముద్దుపెట్టుకోనా... ఆ అరి కాళ్ళు కళ్ళ కద్దుకోనా—నుదురు స్పందిస్తోంది. మనసు రోదిస్తోంది.

''ఎంతసేపురా ఆలోచిస్తావ్...ముక్క దిగపూ!''

ఉలిక్కిపడి కనిపించిన కార్డుని కింద పడ వేశాడు బుచ్చిబాబు. మనసు స్వాధీనంలోకి తెచ్చుకుని ఆటమీద దృష్టి నిలిపాడు.

మీద దృష్టి నిలిపి జాగ్రత్తగా ఆడింది శారద. కింద పడుతున్న ప్రతి ముక్కనీ, పైకి వెళుతున్న ముక్కల్నీ జాగ్రత్తగా గమనించింది.

విషయం బోధపడి పోయిం దామెకి—రాధ విజయ రహస్యం.

రాధ దిగువనుంచి తీసిన ప్రతి ముక్కకీ జోడీ ముక్కని పేకలోంచో, తన చేతిలోంచో తీసి 'భక్తిగా' కింద పడేస్తున్నాడు బుచ్చిబాబు. చివరికి తనకి సెట్టు అయిన ముక్కల్లోంచి కూడా ముక్క తీసి కింద పడవేస్తున్నాడు—ఆమెకి అవసరమైన ముక్క అనిపిస్తే.

ఆ సంగతి రాధ గ్రహిస్తున్నట్లు లేదు. శ్రమ లేకుండా దొరుకుతున్న కావలసిన ముక్కల్ని తీసుకుని వరసగా సెట్లు పేర్చేసి ఆటలు చూపి స్తోంది బుద్ధిగా.

''అమ్మ, దొంగా'' అనుకుంది శారద ఆశ్చర్యంతో తలమునకలై పోతూ. కోపమంతా కరిగిపోయి అప్ప

వచ్చా? ఇప్పుడు రాధకి నీ మొహం ఎలా చూపిస్తావ్. ఏడువ్ కూర్చుని. వెధవ. వెధవాని అంట్లు వెధవా! తనివితీరా తిట్టుకుంటున్నాడు.

తరువాత ఆటకి పేకముక్కలు కలపబో తోంది శారద.


''ఇంక వస్తాను శారదా! కొద్దిగా పనుంది ఇంట్లో. వెళ్ళి ఫస్ట్ షోకి వెళ్దాం అనుకున్నాం అందరం'' అంటూ లేచింది రాధ.

గిజగిజ లాడిపోయాడు బుచ్చిబాబు.

'నీలాంటి మురికి వెధవలతో ఆడటానికి చిరాకేసే లేచేసింది రాధ. నీకు బుద్ధుందా గాడిదా! అంతరాత్మ ఆక్రోశిస్తోంది.

తనూ లేచింది శారద పేకముక్కలు తీసుకుని.

''రారా అన్నయ్యా'' అని ఆప్యాయంగా పిలిచిన చెల్లి కూడా తనకి చెప్పనన్నా చెప్పకుండా లేచి వెళ్ళిపోయింది, పేక ముక్కలు తీసుకుని. తనంటే ఎంత అసహ్యం వేసిందో!




వరసగా పది ఆటలు అయ్యాయి.

ఈ పది ఆటల్లోనూ ఒక్క ఆటమాత్రం చూపించ గలిగింది శారద. తొమ్మిదాటలు గెలిచింది రాధ. ఒక్క ఆట కొట్టలేదు బుచ్చిబాబు.

శారదకి ఆశ్చర్యం వేసింది.

బుచ్చిబాబు ఒక్క ఆట కూడా గెలవ నందుకు కాదు. అందులో వింతేమీ లేదు. నలుగురూ కూర్చుని ఎప్పుడు ఆడినా ముందు ''గాడిద''అయి పోయి 'హమ్మయ్య' అని వూపిరి పీల్చుకుంటుంటాడు బుచ్చిబాబు.

ఆమెకు ఆశ్చర్యం కలిగించిందల్లా పది ఆటల్లో తొమ్మిది ఆటలు రాధ గెలవగలగటం...చతుర్ముఖ పారాయణంలో రాధ చాతుర్యమెంతో కూడా ఆమెకి తెలుసు. నిజం చెప్పాలంటే తమ ముగ్గురిలో ఖచ్చితంగా గెలుపు సాధించగలిగేది తనొక్కర్తే!

మరేమిటి రాధ గెలుపులోని కిటుకు! తను సరిగ్గా ఆడలేకపోతూందా?

మరుసటి ఆటా, ఆ మరుసటి ఆటా ఆట

మీాత చెప్పలేని ప్రేమ, వాత్సల్యం కలిగాయి. ఆనక కిసుక్కున నవ్వింది. ఆపైన పగలబడి నవ్వేసింది జరిగింది తలుచుకుని తలుచుకుని.

ఆమె హఠాత్తుగా ఎందుకలా నవ్వుతుందో తెలీక బిత్తరపోయి చూసింది రాధ.

ఆ నవ్వుకు కారణం అర్థం చేసుకున్న బుచ్చి బాబు మాత్రం పేకముక్కల చాటున ముఖం దాచుకున్నాడు. అక్కణ్ణుంచీ హఠాత్తుగా మాయమై పోదామా అని వేగిరపడ్డాడు.

కానీ సాధ్యపడక కన్నంలో దొరికిన దొంగలా తల వంచు క్కూర్చున్నాడు.

• • • •

బుర్ర వంచుక్కూర్చున్న బుచ్చిబాబు బుర్రలో ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి.

రాధకు అర్థమైపోయి ఉంటుంది ఈపాటికి తను చేసిన వెధవపని. తనూ అవమానం ఫీలవు తోందా! తనని అసహ్యించుకుంటోందా. 'వెధవా బుద్ధుందా? అవతలివాళ్ళ ఫీలింగ్స్ హర్ట్ చెయ్య

''ఎలా మొహం చూపించను శారదకి''

కాలుగాలిన పిల్లిలా ఇల్లంతా తిరిగాడు.

పుస్తకాలు చేదనిపించాయి. పాటలు వెగటని పించాయి. పడుకుని కుంభకర్ణుడిలా నిద్రపోదా మనిపించింది. మందుకొట్టే దేవదాసులమీాద సానుభూతి కలిగింది. వాళ్ళు మందుకొట్టడం ఎంత 'సకారణమో' బోధపడింది.

నిద్రపోయే ప్రయత్నం చేస్తుండగా హఠా త్తుగా గుర్తొచ్చింది.

ఇందాక ఆటలో ఒకసారి కిందపడిన ముక్కల నుంచి అప్పుడే పడిన ముక్కకి బదులు అంతకు క్రితమెప్పుడో పడిన ముక్కని శారద తీస్తుంటే, తను వాదనకి దిగాడు. 'ఒక ముక్కకి ఒక ముక్క తీస్తావేం...జోడు పెట్టుకోవే చెల్లాయ్' అన్నాడు వెక్కిరింతగా—మామూలు ధోరణిలో. అది కానీ రాధ తప్పుగా తీసుకుందా? ఆమెని హేళన చేస్తు న్నట్లు భావించిందా?

ఎగిరి కూర్చున్నాడు బుచ్చిబాబు. నిద్ర

మత్తు వదిలిపోయింది.

"నా ఉద్దేశం అది కాదు. నా ఉద్దేశం అది కాదు. రాధగారూ ప్లీజ్..." అంటూ గబగబా మంచం దిగాడు. చొక్కా వేసుకున్నాడు.

"వెర్రివెధవా. ఎక్కడికి బయులు దేరుతున్నావ్. బుర్రలేని బుద్ధి తక్కువ వెధవా? ఎలా చెబుతావ్ ఈ సంగతి ఆమెకి?

"అవును ఎలా చెబుతాను. శారదకి చెప్తాను. తను ఆ ఉద్దేశ్యంతో అనలేదని రాధగారికి చెప్పమని"

"ఎలా చెబుతావ్ ఏమని చెబుతావ్."

ఠక్కున ఆగిపోయాడు.

"అన్నీ తన వూహలేకానీ. అసలామె పట్టించుకుంటోందో లేదో తెలీదు. తన మాటలనీ తననీ కూడా అసలు పట్టించుకుంటోందో లేదో...అన్నీ తన వూహలేనేమో."

చప్పున మంచంమీద కూలబడిపోయాడు.

పిచ్చెక్కి పోయినట్లు ఉంది.

వెధవా. చవట జోకుల చచ్చువెధవా."

ఇంట్లో కూర్చుంటే మరీ పిచ్చెక్కుతున్నట్లని పించింది.

సైకిలు వేసుకుని వూరంతా తిరిగాడు.

ఎక్కడైనా హఠాత్తుగా రాధగారు కనిపిస్తే బావుణ్ను.

ఆమె కళ్ళలోకి జాలిగా చూస్తాడు. తనని మన్నించమని జాలిగా వేడుకుంటాడు.

కనిపించిన ప్రతి రిక్షాలోకీ తొంగి చూచాడు.

సినిమా హాల్సు చుట్టూ తిరిగాడు. ఆశగా వెతికాడు ప్రతిచోటా.

ఇంటికొచ్చి కూర్చుని ఏమిటేమిటో రాశాడు. ఏమిటేమిటో గీశాడు.

జాలి కళ్ళతో బేలగుండెలో పడి నిద్రపోయాడు.

ఆ మర్నాడు మధ్యాహ్నం ఎప్పటిలా రాధ రాలేదు. మరీ నీరసించిపోయాడు బుచ్చిబాబు. సాయంత్రం వరకూ బిక్కమొహం వేసుకుని

మనసు రాధ చిరునవ్వు పక్కకే మొగ్గుతుంది ఆ క్షణాన. అది ఖచ్చితమైన నిజం.


ఆశగా వెతుకుతున్నాయి అతని కళ్ళు అటూ, ఇటూ.


ఆ రంగుల ప్రపంచంలో ఏదీ అతన్ని ఆకర్షించడం లేదు. కనువిందు చేస్తూ సందడిగా తిరుగుతున్న రకరకాల రంగుల బొమ్మల్లో ఏ 'బొమ్మా' అతని దృష్టి నాకర్షించడం లేదు. కరిగి వరదలై ప్రవహిస్తున్న ఆ సౌందర్యలహరిలో ఏ 'మచ్చెకంటీ' అతన్ని ఆకర్షించడం లేదు.

అతని కళ్ళు రాధ పోలికలున్న, రాధని తలపించే 'పద్మనయున' కోసమే ఆశగా వెతుకుతున్నాయి.

హఠాత్తుగా అతని కళ్ళకీ, కాళ్ళకీ సంకెళ్ళు పడ్డాయి.

ఒక లేడీస్ కార్నర్ దగ్గిర లాకెట్లు ఏవో చేతిలోకి తీసుకుని చూస్తున్నారు స్నేహితురాళ్ళిద్దరూ.



తన తప్పేమిటో స్పష్టంగా తెలుస్తోంది. ఆమె పట్టించుకున్నట్లు కనిపించకపోయినా తన తెలివి తక్కువ వాగుడు ఖచ్చితంగా ఆమెను నొప్పించే ఉండాలి.

"వెధవా, వెధవా, వెధవ్వా'

పిడికిలి బిగించి బలంకొద్దీ ఫెళ్ళున, ఫెటేల్మన ఫెడేల్మని గుద్దుకున్నాడు దవడమీద.

జివ్వుమంది. గూబ గుయ్యిమంది. పళ్ళ వరస కదలింది. నెత్తురు నాలికకి తగిలింది.

"కసి తీరింది, వెధవా చావు."

తాత్కాలికంగా ఉపశమనం కలిగింది ఆ బాధ వల్ల.

ఆ బాధ తగ్గాక పాత బాధ తిరగబెట్టింది.

కుదురుగా కూర్చోలేక పోయాడు. ఒకచోట నిలవలేకపోయాడు.

కొన్ని లక్షలసార్లు తిట్టుకున్నాడు తనని తను.

"వెధవా. వెధవ వాగుడూ నీవూ. నోరు కంట్రోలు చేసుకోలేవూ. చచ్చు జోకుల చవట

మాటిమాటికీ వీధి గుమ్మకేసి చూస్తూ, కాదగాలిన పిల్లిలా కాలక్షేపం చేసి, తోచక వూరుమీద పడి, వూరంతా తిరిగి, ఇంటికి చేరుకున్న అతనికి ఇంట్లో శారద కనిపించలేదు.

రాధ వస్తే తనతో కలిసి ఎగ్జిబిషన్‌కి వెళ్ళిందిటద

రెక్కలు కట్టుకుని ఎగిరిపోయాడు బుచ్చిబాబు.

ఆదివారం అవటంవలన ఎగ్జిబిషన్ చాలా సందడిగా కళకళ్ళాడుతోంది.

"యాంటీ క్లాక్ వైజు"గా ప్రదక్షిణ సాగించాడు బుచ్చిబాబు.

ఒక్కసారి రాధని చూడాలి. ఆమె కళ్ళలోకి చూడాలి. ఆ భావాలు చదవాలి అదీ అతని తపన.

శ్రీకృష్ణుణ్ణి తులసిదళంతో తులాభారం తూచినట్లుగా.

ప్రపంచంలో ఉన్న సర్వసంపదలనీ, సర్వ సౌఖ్యాలనీ, సమస్త వినోదాలనీ, సమస్త సుఖ సంతోషాలనీ ఒక ప్రక్కా, రాధ తనని చూసినవ్వే చిరునవ్వు ఒక్కటే ఒక ప్రక్కా ఉంచితే—అతని


నేలకు మేకేసి కొట్టినట్లుగా అడుగు ముందుకు పడ లే దతనికి.

దగ్గిరగా వెళ్దామా, వెళ్ళి పలకరిద్దామా వద్దా అని మీమాంసలో పడి తన్నుకుంటున్న బుచ్చిబాబుని మొదట రాధే చూసింది. శారద చెవిలో ఆ సంగతి చెప్పింది.

నవ్వుతూ దగ్గిరికి వచ్చింది శారద. అనుసరించింది రాధ.

అప్పుడే వాళ్ళని చూసి ఆశ్చర్యపడినట్లు నటించాలని ప్రయత్నించాడు బుచ్చిబాబు. కానీ కుదరలేదు. అతని మొహం చూస్తుంటే ఆశ్చర్యార్థకం కాగడా వేసినా కనపడటంలేదు. పైపెచ్చు పక్కవాడి జేబులో చెయ్యి పెట్టి దొరికిపోయి, "సారీ, నా జేబనుకున్నాను" అని వ్యర్థంగా బుకాయించబోతున్నవాడి ఫోజు పడిపోయిం దప్పుడే అతని మొహంలో.

పైగా, "అమ్మ చెప్పిందా మేం ఎగ్జిబిషన్‌కి వచ్చామని" అన్న శారద పలకరింపుతో అతని




మొహంలో మరీ ఆముదం కళ పడిపోయింది.

ముసిముసిగా నవ్వింది శారద, అతని అవస్థ చూసి.

రాధ కూడా నవ్వు దాచుకుంటూ నన్నని చిరు నవ్వు మొహంతో అతని కళ్ళలోకి ఆపేక్షగా చూసింది.

"రాధ కోపంగా లేదు. నవ్వింది. తనకేసి ఆపేక్షగా చూసింది."

తబ్బిబ్బయి తలక్రిందులై పోయాడు బుచ్చిబాబు. రాకెట్ల అవసరం లేకుండా చంద్ర మండలం ఎత్తుకి ఎగిరి (ఎదిగి) పోయి చంద్రుణ్ణి ముద్దు పెట్టుకుని వచ్చేశాడు. ఆనక కృతజ్ఞతా భారంతో క్రుంగిపోయి, వంగిపోయి, ఒదిగిపోయి, ఒదిగొదిగిపోయి, ముడుచుకుని ముడుచుకుని ముడుచుకునిపోయి, ఆమె పాదాలమీద—ఆ పాద పద్మాలమీద—పడిపోయాడు వో బుల్లిపువ్వై.

వంగి ఆ పువ్వుని తీసుకుని ముద్దాడి తలలో తురుముకుంది రాధ.

● ● ● ●

మూడు నాలుగు వారాల కోసారి బుచ్చిబాబు గది సర్ది, అతను చిందర వందర చేసిన పుస్తకాల అలమారుని ఒక కొలిక్కి తీసుకురావడం వో ఉద్యోగం శారదకి.

ఆ రోజు మధ్యాహ్నం కూడా ఆమె అదే కార్య క్రమంలో ఉండగా, ఆమె దృష్టిని ఆకర్షించింది ఒక పుస్తకం. కుతూహలం కలిగించే విషయాలు కనపడటంతో ఆ కుతూహలాన్ని అణచుకునే ప్రయత్నమేదీ చెయ్యకుండా, కుతూహలంగా పేజీలు తిరగేసింది, కుదురుగా కుర్చీలో కూర్చుని.

పేజీలు తిరగేస్తున్నంతసేపూ ఆమె పెదవుల మీద సన్నని చిరునవ్వు లాస్యం చేస్తూనే ఉంది. పేజీలన్నీ తిరగేసి, "హన్నా అన్నా! నేను దేవుడికి దణ్ణం పెట్టుకున్నప్పుడల్లా వెక్కిరిస్తావుకదూ నన్ను! చేతినిండా దొరికా విప్పుడు. ఉండు, నీ పని చెబుతా" అనుకుంటూ లేచి ముందు గదిలోకి వచ్చింది.

యథాప్రకారం ముందు గదిలో కిటికీ దగ్గిర కూర్చుని పుస్తకం చదువుకుంటు (న్నట్లు నటిస్తు) న్నాడు బుచ్చిబాబు.

పుస్తకం వెనకాల దాచి పట్టుకుని "అన్నయ్యా" అంటూ గదిలోకి అడుగు పెట్టింది శారద.

ఆ గొంతు విని ఉలిక్కిపడ్డాడు బుచ్చిబాబు.

అతను ఏదైనా వెధవ పని చేసినప్పుడు, అది తను చూసినప్పుడు, చొక్కా పుచ్చుకుని నిలేయ బోతున్న దోరణిలో, చెవి పుచ్చుకుని మెలేయ్య బోతున్న దోరణిలో పిలిచే పిలుపది.

చెల్లెలిచేత చివాట్లు తినటం అతనికి ఇష్ట మైన కార్యక్రమాల్లో ఒకటి. ఆమె మృదువుగా మందలిస్తుంటే, మొట్టికాయ లేస్తున్నట్లు చివాట్లు పెడుతుంటే ఇష్టంగా, శ్రద్ధగా ఆ చివాట్లన్నీ కడుపు నిండా భోంచేస్తాడు బుచ్చి బాబు.

వయసులో తనకంటే చిన్నదైనా బుద్ధిలో తనకంటే పెద్దది అని శారదమీద అతనికి చెప్పలేనంత గౌరవం.

అందుకే తనని చివాట్లు వేసే చనువూ, అధికారమూ సర్వ హక్కులతో ఆమె పరం చేసే శాడు బుచ్చిబాబు.

ఎప్పుడైనా ఏమీ తోచకపోతే శారద ఎదురుగా కూర్చుని, ఆమె చేస్తున్న పని పాడుచేస్తూ, "తోచ ట్లేదే, చెల్లాయ్! కాస్త కోప్పడవ్ కాస్సేపు" అని విసిగించి విసిగించి ఆమెచేత నిజమైన చివాట్లే తింటూ ఆనందించటం కూడా కద్దు.

తనని చెవి పుచ్చుకుని నిలవేయబోయే దోరణిలో పిలిచే ఆ పిలుపు అతనికి బాగా అలవాటే.

"కానీ ఇదేమిటి ఈసారి ఈ గొంతు మరీ వింతగా ఉంది!"

"అన్నయ్యా! నేను దేవుడికి దణ్ణం పెట్టు కున్నప్పుడల్లా వెక్కిరిస్తావు కదూ నన్ను....మరి దీన్నేమంటారురా!"

చెల్లెలి చేతిలో పుస్తకం చూసి పక్కన బాంబు పేలినట్లు ఉలిక్కిపడ్డాడు బుచ్చిబాబు. గబుక్కున లేచి పుస్తకం లాక్కోబోయాడు.

చటుక్కున పుస్తకం దాచేసింది శారద.

"లాక్కుని ప్రయోజనం లేదురా, అన్నయ్యా! పుస్తకమంతా తిరగేశానులే. కొద్దిగా సందేహాలు వచ్చాయిరా. అవి తీరుస్తావేమోనని వచ్చానన్నమాట" అంటూ అతనికి ఎదురుగా కుర్చీలో కూర్చుంది— ఏమరుపాటున అతను లాక్కోవటానికి వీల్లేకుండా పుస్తకాన్ని గట్టిగా పట్టుకుని.

తలొంచుకుని పుస్తకంలో మొహం దాచు కున్నాడు బుచ్చిబాబు.

"నీకు విగ్రహారాధన అంటే ఇష్టం లేదంటావు కదరా, అన్నయ్యా. మరి దీన్నేమంటారురా?" అంటూ ఒక పేజీ తిప్పింది శారద.

ముమ్మూర్తులా రాధ పోలికలున్న ఒక బొమ్మ గీసుకున్నాడు బుచ్చిబాబు ఆ పేజీలో. ఆ బొమ్మని పద్మాసనం వేయించి పద్మంలో కూర్చోపెట్టాడు. తలమీద కిరీటం పెట్టాడు. తల చుట్టూ కాంతి చక్రం గీశాడు. చుట్టూ మందిరం వేశాడు. ఆ మందిరం ముందు బుద్ధిగా బుద్ధుడిలా తన బొమ్మ గీసుకున్నాడు.

కిసుక్కున నవ్వింది శారద.

"అమ్మో! భక్తి పిచ్చి చాలా ముదిరింది" అంది.

"మంత్రాలూ, పూజలూ, స్తోత్రాలూ, దండకాలూ...ఇవేమీ ఇష్టం ఉండవుకదురా నీకు, మరి వీటి నేమంటారో" అంటూ ఇంకో పేజీ తిప్పింది.

ఆ పేజీనిండా "రాధ కోటి" రాసుకున్నాడు బుచ్చిబాబు. మధ్య మధ్య "రాధ బంగారు తల్లి" "రాధ బంగారుతల్లి" అని తనివితీరా రాసు కున్నాడు.

"ఇవి మంత్రాలు కాబోలు, అన్నయ్యా! మంత్రాలూ, స్తోత్రాలూ, దండకాలూ కూడా ఇలాగే పుట్టి ఉంటాయిరా. చెప్పలేని భక్తిని వెల్లడి చేసుకుంటానికి అవి మార్గాలు కాబోలు" అంటూ తర్వాత పేజీలు తిప్పింది.

ప్రతి పేజీలోనూ 'రాధ నామస్మరణం', 'రాధ చిత్రతోరణం' —రాధని రకరకాలుగా అందాల భంగిమల్లో చిత్రించుకున్నాడు. ఒకచోట ఆమె పాదాలు ముద్దాడుతున్నట్లు, ఒకచోట ఆమె చేతులు ముద్దాడుతున్నట్లు, మరోచోట ఆమె పాదాలు అరిచేతుల్లోకి తీసుకుని కళ్ళ కద్దుకుంటున్నట్లు, ఆమె పాదాలని నుదుటి కానించుకుని పరవశంగా తన్మయంగా కళ్ళు మూసుకుంటున్నట్లు...

"ఇది ఆరాధనన్న మాట. నాన్నగారు కళ్ళు మూసుకుని జపం చేసుకుంటుంటే వెక్కిరిస్తావ్. మరి నువ్వు రోజూ కిటికీదగ్గిర పుస్తకం పట్టు క్కూర్చుని చేసేదేమిట్రా, అన్నయ్యా! జపం కాదూ...ధ్యానం కాదూ...తపస్సు కాదూ" అంటూ పేజీ తిప్పి ఆశ్చర్యం నటిస్తూ, "ఇదేమిట్రోయ్, ఇన్ని క్షమాపణలు రాశావ్" అంది.

"రాధగారూ, క్షమించండి. నా ఉద్దేశం అది కాదు. ప్లీజు నన్ను మన్నించరూ..." ఇదే వరస పేజీనిండా. పేజీలు నింపేశాడు ఆ స్తోత్ర పారంతోనే.

"ఇది చేసిన తప్పుల్ని తలుచుకుంటూ దేవుడి ముందు చెంపలేసుకోవటమూ, గుంజీలు తీయ టమూ నన్నమాట. బావుందిరా, అన్నయ్యా, నీ దేవ తార్చన" అంటూ శారద తలెత్తి చూసేసరికి తేలు కుట్టినట్లు గబుక్కున కుర్చీలోంచి లేచి, లోపలేదో పని ఉన్నట్లు గబగబా లోపలికి వెళ్ళి పోతున్నాడు బుచ్చిబాబు.

వీధి గుమ్మంలోంచి లోపలికి వస్తోంది రాధ.

★